క్లుప్తంగా

శివాలయంలో ఘనంగా పూజలు



ప్రత్యేక అలంకారంలో మూలవిరాట్

రైల్వేకోడూరు అర్బన్: రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీభుజంగేశ్వర ఆలయంలో సోమవారం అర్చకుల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం జరిగిన రుద్రాభిషేకంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

డప్పు కళాకారులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న మండెం సుధీర్‌కుమార్

రాయచోటి అర్బన్: ప్రభుత్వం డప్పు కళాకారులను ఆదుకోవాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని డీహెచ్‌పీఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డప్పు కళాకారుల పెన్షన్‌ను టిడిపి ప్రభుత్వం రూ. 3వేల నుంచి 4వేలకు పెంచడం అభినందనీయమన్నారు. అలాగే 18 సంవత్సరాల నిండిన డప్పుకళాకారులందరికి గుర్తింపకార్డులతో పాటు డ్రస్సులు, గజ్జలు,డప్పులు, తదితరాలు అందచేయాలన్నారు. డీహెచ్‌పీయస్ నేతలు సుధాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్జీల స్వీకరణ

పుల్లంపేట: పుల్లంపేట తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా తహసీల్దార్ వెంకట నారాయణ సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నవీన్, విఆర్ఓ సోమశేఖర్ రెడ్డి, సర్వేయర్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం సాగుపై అవగాహన

చిట్వేలి: పశుగ్రాసం వారోత్సవాలలో భాగంగా సోమవారం ఏవీహెచ్ చిట్వేలి పరిధిలోని కేకే వడ్డిపల్లిలో సాగు చేస్తున్న వివిధ రకాల పశుగ్రాసాలను చూపించి వాటిపై అవగాహన కల్పించారు. కేకే వడ్డిపల్లిలో ప్రగతిశీల పాడిరైతు పెంచలయ్య పశుగ్రాసాల సాగులో అనుసరించే పద్ధతులను వివరించారు. పెనగలూరు, చిట్వేలి పశువైద్యులు వేదవతి, భువనేశ్వరీ , ఏహెచ్‌ఏలు పాల్గొన్నారు.

8 మంది జూదరుల అరెస్టు

వీరబల్లి: మండల పరిధిలోని ఓదివీడు పంచాయతీ, కావలిపల్లె సమీపంలో జూదమాడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి రూ. 49500లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీతాపురంపై మంటపంపల్లె విజయం

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ, అరవపల్లిలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నందలూరు ప్రీమియర్ లీగ్ 9వ సీజన్‌లో భాగంగా నిర్వహిస్తున్న హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో సీతాపురం జట్టుపై మంటపంపల్లి విజయం సాధించింది. అలాగే ఉదయం 11 గంటలకు జరిగిన మ్యాచ్‌లో అంబేద్కర్ లెవన్స్‌పై లక్ష్మీనారాయణ జట్టు గెలుపొందింది. మధ్యాహ్నం జరిగిన గాంధీనగర్, ఈద్గా బాయ్స్ జట్ల మధ్య పోరు టైగా ముగిసింది. దీంతో ఆర్గనైజర్లు సూపర్ ఓవర్ వేయించగా ఈద్గా బాయ్స్ జట్టు విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో ఆర్గనైజర్స్ పల్లెగ్రీష్మంత్ రెడ్డి, ముమ్మడి శెట్టి సుధాకర్, మున్నా, శివకోటి, రంజిత్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

చట్టంపై అవగాహన అవసరం

వీరబల్లి: విద్యార్థులకు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, లాయర్ సుంకు రవీంద్ర తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ చట్టాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకుంటే..జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. వివిధ సెక్షన్లు గురించి న్యాయ చట్టాలపై ఎంపీపీ మాట్లాడారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



రాయచోటి పార్టీ కార్యాలయంలో వైఎస్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



సంబేపల్లె మండల కేంద్రంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళి

రాయచోటి అర్బన్: అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లతో కలసి ఆయన పాల్గొన్నారు. బస్టాండులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో భారీకేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిందన్నారు. వైఎస్ఆర్‌కు భారత రత్న ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు బేపారి హమమ్మద్‌ఖాన్, హారూన్‌బాషా, ఫయాజ్ అహమ్మద్, కొలిమి చాన్‌బాషా, రౌనఖ్‌హుస్సేన్; గౌస్‌ఖాన్, రియా ర్ రహిమాన్, జానం రవీంద్ర, సుగవాసి శ్యామ్, ఈశ్వర్ ప్రసాద్, విజయభాస్కర్, మురికినాటి వెంకట్రామి రెడ్డి, అయ్యవారిరెడ్డి, గువ్వల బుజ్జిబాబు, నవాజ్‌క్రిష్ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్సార్

రైల్వేకోడూరు అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజ రీయంబర్స్‌మెంట్‌లతోపాటు రైతులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టోల్ గేట్ వద్ద వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

దౌర్జన్యాలు ఆపాలి

రాష్ట్రంలో టీడీపీ నాయకులు అధికారం అడ్డం పెట్టుకొని పేదలు, వైఎస్సార్ సానుభూతి పరులపై దౌర్జన్యాలు, దాడులు చేస్తున్నారని కొత్త సంస్కృతికి తెరలేపారని తెలిపారు. వాటిని ఆపక పోతే మూల్యం చెల్లిచక తప్పదన్నారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డిధ్వాజారెడ్డి, పంజంసుకుమార్‌రెడ్డి, జెట్పీటీసీ రత్నమ్మ, సాయికిషోర్‌రెడ్డి, అన్వర్‌బాషా, గుత్తిరెడ్డిహరినాద్‌రెడ్డి, సీహెచ్‌రమేష్,మార్కెట్ చైర్మన్ సుబ్బరామరాజు, లింగంలక్ష్మీకర్, సుధాకర్ రాజు, మారెళ్ల రాజేశ్వరి, సీడీనాగేంద్ర, భరత్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శ్రీరాంవినోద్, శివారెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, ఆర్వీరమణ, రత్తయ్య, గోపి, మల్లికార్జున పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

సిద్దవటం: సిద్దవటం మండలం లోని భాకరాపేట మూడురోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి వలిచాన్, మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, వైఎస్‌ఆర్‌సీపీ మండల ప్రతినిధి ఉపాసి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి

సంబేపల్లి: మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. మోటకట్ల, దేవపట్ల, గుట్టపల్లె, శెట్టిపల్లె, దుద్యాల, సంబేపల్లెలో ఎంపిపి నాగశ్రీలక్ష్మీ, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి ఉపేంద్రనాథ్ రెడ్డి, వి.వి. ప్రతాప్‌రెడ్డి, షేట్ వెంకట్రామిరెడ్డి, వి.వెంకటరమణారెడ్డి, నాగరాజుయాదవ్, అన్నారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

మహానేత.....మనసా స్మరామి

రాజంపేట టౌన్: దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను రాజంపేటలో సోమవారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పోలి రఘునాధ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు చైర్మన్‌కు కేక్‌ను తినిపించి జోహార్ వైఎస్సార్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. పేదలకు చేసిన సేవలకు గుర్తింపుగా వైఎస్సార్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పోలా రమణారెడ్డి, జెనుగు కృష్ణారావుయాదవ్, వడ్డే రమణ, డీలర్ సుబ్బరామిరెడ్డి, గౌస్, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, డీ.భాస్కర్‌రాజు, సనిశెట్టి నవీన్‌కుమార్, దండు గోపి, మసూద్, మిర్యాల సురేఖ, ఆరెళ్ళ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండలంలో కొండూరు అజయ్ రెడ్డి, విజయ్ రెడ్డిల ఆదేశాల మేరకు చక్రంపేటలో 30 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు. వైఎస్ విగ్రహానికి నిలువెత్తు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ కేతా చక్రపాణి, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు, వెంటరెడ్డి, చక్రంపేట వైఎస్సార్ సిపి నాయకులు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు రెడ్డి, సుబ్బారెడ్డి, ధనుంజయరెడ్డి, శివయ్య, వైఎస్సార్ సిపి ముస్లిం నాయకుడు ఇంతియాజ్, హరీష్, సానారెడ్డి, కామనూరు నరసింహారెడ్డి, నాగసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రెడ్డయ్య నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్‌లు గోపినాథ్ రెడ్డి, ఈశ్వరయ్య, ఎంపీటీసీ సుబ్బరామరాజు, అన్నమయ్య జిల్లా వైసీపీ బీసీ సంఘం నాయకుడు మోడెం నాగభూషణం, శ్రీరాములు రెడ్డి, నారాయణ రెడ్డి, ఎర్రగడ్డల సుబ్బరామరాజు, మదన్ మోహన్ నాయుడు, ఓదివీడు శివ, ఓదివీడు నరేష్ స్వామి పాల్గొన్నారు.

ఊరూరా వైఎస్సార్ జయంతి

లక్కిరెడ్డిపల్లి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలో మూడు రోడ్లకూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ఎంపీఈసీ దస్తగిరి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, కాజా, బాబ్జాన్, వైఎస్సార్ సిపి నాయకులు నాగేంద్ర బాబు, నారద, సుబ్బయ్య గజమాలలు వే నివాళులు అర్పించారు. కస్తూరాజుగారిపల్లి గ్రామంలోని చాగల గుట్టపల్లెలోని వైఎస్ విగ్రహానికి మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ సిద్దక రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ పోలి సుబ్బారెడ్డి, సర్పంచ్ సిద్దక నాగిరెడ్డి, ఉప సర్పంచ్ చిన్నప్ప, వైఎస్సార్ సిపి శ్రేణులు వెంకటేష్, గురుమూర్తి, పచ్చిపాల ధర్మారెడ్డి, రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, ఈశ్వరయ్యలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పందిళ్లపల్లెలోని వైఎస్ విగ్రహానికి జై చంద్రారెడ్డి, మల్ రెడ్డి, డిల్లీ విశ్వనాథ రెడ్డి, నారాయణ రెడ్డి, లక్ష్మీరెడ్డిలు గజమాల వేసి నివాళులు అర్పించారు. దిన్నెపాడు నరసింహారాజుగారి పల్లె, కోనంపేటలోని వైఎస్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార సిపి శ్రేణులు పూలమాలలు వేశారు.

గాలివీడు: మండల కేంద్రంలోని వైఎస్సార్‌విగ్రహానికి వైఎస్సార్ వెలిగల్లులో అరవీడు, గోరాన్‌చెరువు, నూలివీడు, పూలుకుంట, వెలిగల్లు ప్రాజెక్టు వద్ద వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పండుగ వాతరణంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్రాలకు చేసిన సేవలను, పేదలకు అందించిన సంక్షేమ పాలన గురించి కొనియాడారు.

ఒంటిమిట్ట: ఒంటిమిట్టలో చెరువుకట్టపై ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

సుండుపల్లి: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ నసీమా భాను, మైనార్టీ నాయకులు రహీమ్ బాష, కలీమ్ పాల్గొన్నారు.

నందలూరు: మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, జడ్పీటీసీ ప్రతినిధి గడికోట వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నందలూరు బస్టాండ్ కూడలి సమీపంలో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్సార్ సీపీ నాయకులకు పంచిపెట్టారు. రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, గంపా సుధాకర్, ఎంఏ జాఫర్ బేగ్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, నడివీధి సుధాకర్, ఉప సర్పంచ్ ఇబ్బు, గుండు మల్లికార్జున రెడ్డి, భాస్కర్ యాదవ్, ఆనాల మధు యాదవ్, సోమిశెట్టి ప్రభాకర్, అరిగె నాని, పెనుబాల నాగసుబ్బయ్య, కాకి చంద్ర, షావల్లి, మహబూబ్ బాష, బ్యాంకు నారాయణ, ఎముక దుర్గయ్య, ఆకేపాటి రమేష్ రెడ్డి, ఎంపీటీసీ శివయ్య, ఎ సుబ్బరామిరెడ్డి, మోడపోతుల సుధాకర్, పల్లె నాగయ్య, పఠాన్ అక్బర్ ఖాన్, పసతల గంగయ్య, నవాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా...

రామాపురం: ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు ఏదో విధంగా అందించిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, బాబు , విజయభాస్కర్, రాము, చెన్నారెడ్డి, ఆంజనేయులు, చెన్నారెడ్డి, ఆదిరెడ్డి, నాగభూశిరెడ్డి, యోగాంజల్‌రెడ్డి పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

చిన్నమండెం : చిన్నమండెం మండల వ్యాప్తంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాదరెడ్డి కేక్ కట్ చేశారు. అలాగే చాకిబండ, మల్లూరు క్రాస్, కేశాపురం రెడ్డివారిపల్లె, వండాడి గ్రామాల్లో గల వైఎస్ఆర్ విగ్రహాల వద్ద వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌అలీఖాన్, సర్పంచులు లోకేశ్వర్‌రెడ్డి, అఫ్రోజ్, సుగతుల్లా, సజాదు, బాషా, పవన్, సమీర్, సైపుల్లా, నరేష్ నాయుడు, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

ప్రజానాయకుడు వైఎస్సార్

చిట్వేలి: ప్రజల అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా పాలన సాగించి ప్రజల హృదయాలలో సుస్థిరంగా నిలిచిపోయిన ప్రజా నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ సర్కిల్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రమణారెడ్డి, ప్రభాకర్, కనకరాజు, ఎంపిపి కో–ఆప్షన్ సభ్యులు అన్సార్ బాష, గులాం బాష, హజరత్ రెడ్డి, రాముడు, శివరాం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

ఓబులవారిపల్లె (రైల్వేకోడూరు అర్బన్): మండలంలోని ఓబులవారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సిపి మండలాధ్యక్షులు వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన నివాళులు అర్పించారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, తల్లెం భరత్ కుమార్ రెడ్డి, కృష్ణయ్య, రమేష్ కుమార్ రెడ్డి, ఈశ్వరయ్య, ప్రతాప్, దేశయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట: పుల్లంపేట బైపాస్ రోడ్డులో సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గజమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,మడగలం శ్రీను, ఎం శంకర్ రెడ్డి, జడ్పీటిసి రామనాథం, రాజారెడ్డి, మణి, రిజ్వాన్, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



రాజంపేట టౌన్: పోలా శ్రీనివాస్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న నాయకులు



సిద్దవటం: భాకరాపేట వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నేతలు, కార్యకర్తలు



వీరబల్లి: రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



చిట్వేలి: కేక్ కట్ చేస్తున్న కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, తదితరులు



సుండుపల్లెలో.. వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కోడూరులో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కొరముట్ల



గాలివీడులో వైఎస్సార్ జయంతి వేడుకలు



నందలూరులో.. ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



చిన్నమండెంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళి..

అందరికీ అందుబాటులో ఇసుక

సిద్దవటం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరికీ ఇసుక అందుబాటులోకి వచ్చే విధంగా నూతన ఇసుక పాలసీని తీసుకొచ్చిందని రాజంపేట నియోజకవర్గం టీడీపీ నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. సిద్దవటం మండలంలోని జ్యోతి గ్రామంలోని ఇసుక రీచ్‌లో డంపులోని ఇసుక అమ్మకాలకు సోమవారం సాయంత్రం బాలసుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఆదాయం రాకున్నా ఇచ్చిన వాగ్దానం మేరకు ఇసుకను వినియోగ దారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. వినియోగ దారులకు ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన ఇసుకను అందించాలని, ఇక్కడ ఇసుక సరిగా లేదని కొంత మంది ట్రాక్టర్‌ల యజమానులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారికి ప్రత్యామ్నయంగా ఏర్పాటు చేస్తామని చెప్పామన్నారు. తహసీల్దారు మురాషావలి, ఎంపీడీఓ ఉమామహేశ్వర్‌రావు, ఎస్‌ఐ పెద్ద ఓబన్న, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ లక్ష్మీనరసయ్య, ఏపీఎం వెంకటేష్, టీడీపీ నాయకులు నాగముని రెడ్డి, గంజి సుబ్బరాయుడు, చెంచయ్యనాయుడు, రామ్మోహన్‌నాయుడు, రాజశేఖర్‌యాదవ్, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.



ఇసుక రీచ్‌లోని అమ్మకాలను ప్రారంభిస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం

అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటాం

- మండిపల్లి వ్యాఖ్యలు అర్థరహితం
- మంత్రిపై ధ్వజమెత్తిన ఎంపీపీ నాగశ్రీలక్ష్మి

రాయచోటి: అభివృద్ధికి తాము ఎప్పుడూ ముందుంటామని అలాంటి తమపై మంత్రి హోదాలో ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని మండల ఎంపీపీ నాగశ్రీలక్ష్మి ధ్వజమెత్తారు. సోమవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహించే వారం రోజుల ముందే రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి సమాచారాన్ని అందించడం జరిగిందని, సమావేశం జరిగే రోజున ఎంపీడీఓ కార్యాలయంలోకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చొరబడి ప్రజా ప్రతినిధులపై దుర్భాషలాడడమే కాకుండా కుర్చీలు, శిలాఫలకాలను ధ్వంసం చేశారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను, అధికారులు, ప్రజా ప్రతినిధులనే అలా చేస్తే, మండల సర్వసభ్య సమావేశానికి మహిళా ఎంపీటీసీలు ఎలా వస్తారని ఆమె ధ్వజమెత్తారు. సర్వసభ్య సమావేశాన్ని టీడీపీ నాయకులు వాయిదా వేస్తే తాము రావాలన్నా, తమకు భద్రత ఉంటుందా అని ప్రశ్నించారు. తమకు సిగ్గు లేదని చెప్పిన మంత్రి సభ గౌరవ మర్యాదలను మంటల్లో కలిపారని మండిపడ్డారు. ఎంపీపీ లేని సమయంలో వైస్‌ఎంపీపీని సభకు అధ్యక్షత నిర్వహించాల్సిన మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. తాము ఎల్లప్పుడూ అభివృద్ధిపై దృష్టి సారించడం జరుగుతుందని, మరో పది రోజులలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏ తేదిన జరపాలో మంత్రి చెబితే ఆ రోజు సమావేశాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధిపై చర్చించడానికి తాము సిద్ధమన్నారు. ఆమెతో పాటు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ ఉపేందర్‌నాథ్ రెడ్డి, మండల నాయకులు వి.వి.ప్రతాప్‌రెడ్డి, వి.వెంకటరమణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, వాసుదేవరెడ్డి , అన్నారెడ్డి, నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ నాగలక్ష్మి

జోన్ 2 కేటగిరిలోకి మార్చండి

ఆర్డీఓకు వ్యాపారుల వినతి

రాజంపేట టౌన్: ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పడినప్పటి నుంచి తమ వ్యాపారాలు పడిపోయాయని అందువల్ల జోన్–1 కేటగిరిలో తాము మున్సిపాలిటీకి పన్నులు చెల్లించలేకున్నామని పలు వ్యాపారులు సోమవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో ఆర్డీఓ మోహన్‌రావును కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలను జోన్–2 కేటగిరిలోకి తీసుకురావాలని ఆర్డీఓకు విన్నవించారు. అనంతరం రవికుమార్, వ్యాపార సంఘం ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. ఎక్కువ మంది ప్రజలు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తున్నందున బ్రిడ్జి కింద ఇరువైపులా ఉన్న దాదాపు యాభై మందికి పైగా వ్యాపారుల వ్యాపారాలు దారుణంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జికింద ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలను జోన్–2 కేటగిరిలోకి తీసుకొస్తే కొంతమేర పన్నులు తగ్గుతాయని, ఇది వ్యాపారులందరికి కూడా ఎంతో ఉపశమనంగా ఉంటుందని తెలిపారు. ఆర్డీఓ కూడా పరిస్థితి అర్థం చేసుకొని న్యాయం చేస్తామని తెలపడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యాపార సంఘం ప్రతినిధులు వై.గోపాలకృష్ణయ్య, శ్రీనివాసులు, మునిబాలకృష్ణ, రమేష్, వినోద్, రఘు తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓతో మాట్లాడుతున్న వ్యాపారులు

కార్పెంటర్ల సమస్యలను పరిష్కరించండి

రాయచోటి పట్టణంలో ర్యాలీ

రాయచోటి టౌన్ : కార్పెంటర్ల సమస్యలను పరిష్కరించాలంటూ రాయచోటిలో అన్నమయ్య జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని రాజుల కాలనీ నుంచి ఠానా, బంగ్లా, ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడ నుంచి తిరిగి బంగ్లా వచ్చారు. అక్కడ నుంచి ఎస్ఎన్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించుంటూ మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి కార్యాలయం వరకు వెళ్లారు. ఆయన వినతి పత్రమిచ్చారు. ఈసందర్బంగా అధ్యక్షులు షేక్ జిలాన్ తమ సమస్యలు ఏకరువు పెట్టారు. దీనిపై మంత్రి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మోహనచారి, కార్యదర్శి ఎం వెంకటరమణ, కోశాధికారి మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

చిన్నమండెం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. కార్యాలయ సిబ్బందికి ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిన్నమండెం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

పాదయాత్రను ప్రారంభించిన మంత్రి

చిన్నమండెం : ఎమ్మెల్యేగా రాముడు గెలిస్తే తిరుమలకు పాదయాత్రగా వస్తామని మొక్కుకున్న అభిమాని పాదయాత్రను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. కొత్తపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఓర్సు మోహన్‌బాబు మొక్కుకున్న పాదయాత్రను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మోహన్‌బాబును, కార్యకర్తలను అభినందించారు.

బాధితుడికి ఆర్థికసాయం

రామాపురం: మండలంలోని చిట్లూరు దళితవాడకు చెందిన పి.దర్బార్ అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ50వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.